# సెంటర్ సెన్సేషన్

## ప్లీజ్... ప్లీ... ప్లీజ్!

ఎ.గాయత్రీరాజ్



జల్లులు

జల్లులుగా మొదలైన వాన బొండుమల్లెలను దోసిళ్ళతో కుమ్మరిస్తున్నట్టుగా క్షణక్షణానికి వర్షం జోరు ఎక్కువ కాసాగింది.

రోడ్డుకు ఇరువైపుల గగనాన్ని తాకాలని పందెం వేసుకున్నట్లుగా ఎత్తుగా పెరిగిపోయిన విశాలమైన వృక్షాలు శాఖోపశాఖలుగా ఒకదానితో ఒకటి అల్లుకుపోయి అక్కడ నాచురల్ 'టెనల్'గా మారిపోయింది.

ఎనభై కిలోమీటర్ల వేగంతో రేసుగుర్రంలా దూసుకువస్తున్న టొయోటా కారు నాచురల్ టెనల్ దగ్గరకు వచ్చేసరికి నీళ్ళన్నీ కారు వీల్స్‌కి చుట్టుకుపోయి గిర్రున తిరిగిపోతూ కారుని ముందుకు సాగనివ్వటం లేదు.

స్టీరింగ్‌పై వేళ్ళు టైప్ చేస్తున్నట్లుగా ఆడిస్తూ "ఓహ్ షిట్! వెధవ వర్షం ఇప్పుడే రావాలా"... అని తనలో తనే చిన్నగా విసుక్కుంటూ స్కాచ్ బాటిల్ బయటికితీసి మెల్లగా కప్‌లోవంచి నెమ్మదిగా సిప్ చేస్తూ గ్లాస్ డోర్‌లోనుండి వర్షాన్ని చూస్తూ కూర్చున్నాడు.

ఇంకొక రెండు ఫర్లాంగులు వెళితే కమిషనర్‌గారి ఇల్లు వచ్చేస్తుంది. .. కాని ఫ్లడ్‌గేట్స్ వదిలినట్లుగా ఉధృతంగా ఉరవడి పరవళ్ళతో కురుస్తున్న ఈ వర్షం వెళ్ళనిస్తుందా ...?

పోనీ నడిచివెళితే... ఆలోచన వచ్చిన మరు క్షణం రెయిన్‌కోటు వేసుకుని డోర్‌లాక్ చేసి చకచకా నడవసాగాడు.

మరో పది నిమిషాలలో కమిషనర్ ఇంటిముందు ఆగి కాలింగ్‌బెల్ నొక్కాడు. మ్యూజికల్‌గా బెల్ మ్రోగటం మరుక్షణం డోర్ తెరుచుకోవడం ఒకదానివెంట జరిగిపోయాయి.

ఎదురుగా ...సగ్ద సౌందర్యంతో శృంగార శిల్పానికి చలనం వచ్చినట్టుగా మనసు చెదరగొట్టేలా ఉన్న ఆ పదహారేళ్ళ పడుచు నెమలి పింఛాల్లాంటి కనురెప్పలను రెపరెపలాడిస్తూ ...

ఎవరు మీరు... అన్నట్టుగా చూసింది.

మీరు...మీరు...నేను...నేను.. .అంటూ తడబడుతూ కంగారుపడుతున్న ఆ అపరిచితవ్యక్తి ఇబ్బందిని చూస్తూ వస్తున్న నవ్వును చేత గులాబిరేకుల్లాంటి పెదవుల మధ్య బంధించి ...ఓ! అంకుల్ కోసం

## పెద్దలకు మాత్రమే

ఇప్పుడు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్న వాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకం నుంచి వేరైపోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు చదువుకోవడానికి అనుకూలంగా ఇంచక్కా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

వచ్చినట్లున్నారు... ఆయన క్లబ్‌కు వెళ్ళారు...రావడానికి లేటవుతుంది ....వర్షంలో తడిసిపోతున్నారు. లోపలికిరండి... అంటూ ఆహ్వానించింది.

బాగా తడిసిపోయారు. ..టేక్ దిస్‌టవల్... అంటూ టవల్ అందిస్తూ... జస్ట్ ఎ మినిట్ లెట్ అజ్ హావ్ ఎ కప్ ఆఫ్ టీ అంటూ అతను వద్దంటున్నా వినిపించుకోకుండా వెనుదిరిగింది.

వెనుదిరిగిన ఆమె షార్టు మిడ్డీలో అరటిపువ్వుల్లా అందంగా వంపుతిరిగి బలిష్టంగా ...మెరుస్తున్న పిక్కలపై అతని దృష్టి అతుక్కుపోయింది.

వాటే లవ్లీ రోజ్ ఇప్పుడిప్పుడే యవ్వనంలో పెట్టిన ఈ జవ్వని జావళీలే వేరు...అనుకుంటూ చిన్నగా నవ్వుకుని రెయిన్‌కోటు విప్పేసి తలతుడుచుకోసాగాడు...తెల్లని టర్కీటవల్‌నుండి వస్తున్న ఫెర్‌ఫ్యూమ్ అతని ముక్కుపుటాలకు తాకి మత్తెక్కిస్తుండగా ...

కిచన్‌వైపునుండి కెవ్వు మని శబ్దంవిని హర్ష అటు పరుగెత్తాడు... అక్కడ దృశ్యం ఒక్క క్షణం షాక్ తగిలినట్టయి...వెంటనే మేల్కొని భగ్గున వెలుగుతున్న స్టవ్ మంటలను ఆర్పేసి వేడి టీతో టాప్‌షర్ట్ తడిసిపోయి గజగజ వణికిపోతున్న ఆమెను చూసి క్షణం ఆలస్యం చేయకుండా సర్రున షర్టు పైకి లాగేశాడు...

భయంతో వణికిపోతున్న ఆమె రివ్వున అతనిని చుట్టుకుపోయింది. ..వర్షంలో తడిసిపోయి చలికి వణుకుతున్న అతని శరీరం వెచ్చని కాశ్మీర్ శాలువా మెత్తగా చుట్టుకున్నట్టుగా ఆమె అతనిని అల్లుకుపోవటం...

పూర్ణకుంభంలా ఎగిసిపడుతున్న వెచ్చని గుండెలు ఢీ కొనడంతో అతని బుర్ర బ్లాంక్ అయిపోయింది... అతని చేతులు ఆమె నడుము చుట్టూ బలంగా బిగుసుకుపోయాయి..మిడ్డీహుక్స్ ఫట్‌మని తెగి... మినిస్కర్ట్ మెల్లగా నేలమీదకుజారిపోయింది.

మరుక్షణంలో ఆమె ఇబ్బందిగా కదులుతూ అతని బాహుబంధనాల నుండి తప్పించుకోవటానికి ప్రయత్నిస్తున్నది. మత్తులోవున్న మనసు మేల్కొలేని అతని బలిష్టమైన గుప్పెట్లో గులాబిలా చిత్తుగా నలిగిపోసాగింది.

టు ఫిఫ్టీ ఓల్ట్స్ కరెంట్ షాక్ తగిలినట్లుగా హర్ష ఎగిరి అవతల పడ్డాడు. ...ఎదురుగా నగ్నంగా మత్తుగా కదులుతూవున్నది.

ఓ గాడ్. ఏంచేశాను. ఎంత పని జరిగింది....రేప్...రేప్...సెక్షన్ 309 అతని ....ప్రకారం...తన నేరానికి శిక్ష...ఏంచేయాలి... ఆమెను సరిగ్గా పడుకోపెట్టి రివ్వున బయటకు పరిగెత్తాడు.

* * *



ఇరువై అయిదు కిలోల బరువున్న క్రిమనల్‌లా బుక్ చదువుతూ ఏమి అర్థంగాక బుర్రమీద వెంట్రుకల్ని పీకేసుకుని ఒక్కచేత్తో పుస్తకం మోయలేక అది జారిపోవడం, దానివెంటే జారిపోయి బొక్కబోర్లా పడిపోయాడు క్రిమినల్ లాయర్ లింగంగారు.

ఎవరన్నా చూస్తే బావుండదని చటుక్కున లేచి కూర్చుని 'ఒసేవ్ ! ముద్దుల పెళ్ళామా... వర్షం పడుతున్నప్పుడు వేడివేడిగా గారెలు వండిపెట్టమని ఎన్నిసార్లు దేవిరించాను. ఒక్కసారైనా కోరిక తీర్చావా?'' అంటూగావుకేకపెట్టాడు.

''చార్మినార్ సందులో ఎవడో వంగోపెట్టి గుద్దినట్లు ఏవిటా అరుపులు'' అంటూ గారెల ప్లేటు ముందు పెట్టింది ఆయన శ్రీమతి. ఘుమఘుమలాడుతున్న గారెలు నోరూరించేస్తుంటే శ్రీమతిని మెచ్చుకుంటూ ''రావే అందాల నా శ్రీమతి ఇలా వచ్చి నా అంకపీఠం మీద కూర్చో...'' అంటూ తొడ చూపించాడు.

శ్రీవారి ప్రేమకు మురిసిపోయిన శ్రీమతి సిగ్గుతో గ్రైండర్‌లో బ్లేడ్‌లా గిర్రున తిరుగుతూ రివ్వున ఎగిరొచ్చి లాయర్‌గారి తొడమీద కూర్చుంది.

మరుక్షణంలో 'అమ్మో' అంటూ లాయర్ గాలిలో గిరికీలు కొట్టాడు.

'అయ్యో ఏమయిందండీ' అంటూ కంగారుపడిపోయింది.

''ఏమయ్యిందా?... ఎనభై కిలోల సత్రటం తీసుకొచ్చి మోపేస్తే ఇనుపముక్క లాంటి తొడ ఎలా చెక్కపొట్టులా అయిపోయిందో'' అంటూ గిలగిల లాడిపోయాడు.

''చాల్లెండి... ఎలకతోక లాంటి తొడ పట్టుకుని ఇనుపముక్క... అరటితొక్క... అంటూ వెధవ పోలికలు మీరూను... ఇంద'' అంటూ గారె నోటికి అందించింది. చకచకా బుగ్గలాడిస్తూ భార్య కళ్ళలోకి సూటిగా చూశాడు... లింగం

''ఏవిటండీ ఆ చూపు ఏమయ్యింది?'' అంటూ కంగారుగా అడిగింది.



**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.**

"హి... హి కొంటెగా చూస్తున్నానే..." అన్నాడు ఇకిలిస్తూ.

"మీ కొంటెతనం కొంగలు తొక్కెయ్య... ఎవడో చేతబడి చేసినట్టు ఏవిటా మాపు" చటుక్కున గారెలప్లేటు తీసుకుని లోపలికి వెళ్ళిపోయింది.

హర్ష రివ్వున లోపలికి దూసుకువచ్చి లింగంగారు ఉన్నారా అడిగాడు కంగారుగా.

"నేనేనయ్యా లింగాన్ని ఏవిటి సంగతి?" అడిగాడు కూల్‌గా.

హర్ష వణికిపోతూ "రేప్ రేప్ కేస్ సార్" అన్నాడు.

"కంగారుపడకు. రేప్ నీలాంటి కుర్రాళ్ళు కాక నాలాంటి అక్కుపక్షిగాళ్ళు చేయగలరా... కాకపోతే ఫీజ్ పాతిక వేలవుతుంది" అన్నాడు దర్పంగా.

"ఎంత ఖర్చయినా సరే... ఏమి చెయ్యాలో చెప్పండి సార్" అడిగాడు.

"ముందు నువ్వు... ఎక్కడ ఎప్పుడు ఎలా ఎంతసేపు రేప్ చేశావో అంతా విప్పిచెప్పాలి" అన్నాడు.

"ఇప్పుడు అంతా విప్పిచెప్పడం అంత బావుండదేమో" అన్నాడు సిగ్గుపడుతూ.

"అదికాదయ్యా రేపు నేను సిగ్గులేకుండా జడ్జీ బుర్రగుద్ది వాదించాలంటే ఎలా? మరి చెప్పాలి?" అన్నాడు.

"సుమారు ఒక గంట సార్..." అన్నాడు ఇబ్బందిగా.

"ఏవిటి గంటే... అంతా బడాయి... నాకే పెళ్ళయి పాతికేళ్ళు అయ్యింది. నేను ఎప్పుడన్నా..." అని చటుక్కున నాలిక కరుచుకున్నాడు.

"లేదుసార్... కావాలంటే చూడండీ" అంటూ భుజాలు చరిచాడు హర్ష.

లాయర్ దడుసుకున్నాడు. అతని కండబలం చూస్తూ...

"చాల్లేవయ్యా మరీ అంత గట్టిగా చరుచుకోకు. ఇంట్లో ఆడవాళ్ళు వింటే బావుండదు. నేను తట్టుకోలేను. ముందు ఆ హాండ్స్ కిందకి దించేసుకో" అన్నాడు.

"అదేం సార్" అడిగాడు హర్ష

"ఈ రోజుల్లో ఆడవాళ్ళకి 'హీమాన్స్' 'సూపర్‌మాన్స్' తప్ప మామూలు మాన్‌లు నచ్చడం లేదు కదా... సరెసరే తర్వాత ఏం జరిగిందో చెప్పు" అన్నాడు లాయర్.

"అలా ఆ అమ్మాయి నన్ను హత్తుకుపోగానే నాలోనుండి హఠాత్తుగా నిదురలేచాడు" చెప్పసాగాడు హర్ష.

"ఎవడు కాష్మోరానా?..."

"కాదు కాముడు సార్!"

"వాడెందుకు లేచాడు. అసలీ టైంలో వాడికేం పని?..." అడిగాడు అయోమయంగా.

"అబ్బా... మిమ్మల్ని చూస్తుంటే నాకేదో అనుమానంగా ఉంది. మీ ఆవిడమీద కూడా జాలేస్తోంది..." అన్నాడు హర్ష వళ్ళుమండి.

"నువ్వేం పీకలదాకా జారిపడక్కర్లేదు... తర్వాత చెప్పు"

హర్ష చెప్పింది విని లాయర్ కళ్ళు తుడుచుకున్నాడు.

"మీరెందుకు అంతలా ఇదయిపోతున్నారు?" అన్నాడు హర్ష.

"అహ. ఆ అమ్మాయి ఎంత కుమిలిపోతుందోనని..." మరోసారి కళ్ళు తుడుచుకున్నాడు లాయర్.

"ఛఛ... ఆ అమ్మాయి మత్తుగా నిదురపోయింది మీరు మరీ వికారంగా ఏడ్చి అందరినీ శోకింప చేయకండి" అంటున్న హర్ష తలుపులు దడదడ శబ్దం విని చటుక్కున లాయర్ వెనక దాక్కున్నాడు.

లోపలికి దూసుకువచ్చిన 'ఆ అమ్మాయి... అతని వెనుక ఆజానుబాహుడైన కమిషనర్ హర్షను పరికించి చూశాడు.

హర్ష బిగుసుకుపోయాడు.

లాయర్ ముందుకు వచ్చి "అదీ ఘోరమైన రేపే అనుకోండీ... మరి ఈ రేప్ ఎలా జరిగిందంటే..." నసిగాడు లాయర్.

"చాల్లే ఊర్కోవయ్యా రేప్... రేప్ అని పదిసార్లు అరవటానికి బుద్ధిలేదూ... ఏదో పిల్లలు ఆవేశంలో కాలుజారారు. ఇప్పుడు కాళ్ళు చేతులు వెనక్కి తీసుకుంటారు. ఏమవుతుంది. హి ఈజ్ ఓన్లీ పర్సన్ టు బికమ్ మై నీస్ హజ్బెండ్" అంటూ హర్ష చేయి ఆమె చేతిలో కలిపాడు.

"మరి నా పాతికవేలు ఫీజు" గిలగిల లాడిపోయాడు లాయర్.

"పెళ్ళికి వచ్చి గిఫ్ట్‌గా చదివించు. హనీమూన్‌కి వెళ్తారు" అంటూ వెనుదిరిగాడు.

"ఏవిటి హనీమూనా? మరి ఇందాక జరిగిందేవిటి? ట్రయలా?" అంటూ ఉన్న రెండు వెంట్రుకలు పీకేసుకున్నాడు లాయర్ లిం... గం...!

-వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్